ఒక జాతిగా భారతదేశం

1. ప్రపంచంలోని పెద్ద భాషల్లో తెలుగు భాష _____ స్థానంలో ఉంది
2. మన దేశంలో_____ రకాల భాషలను శాసనబద్ధ మైన భాషలుగా గుర్తించారు.
3. భారత రాజ్యాంగాన్ని _____ సంవత్సరంలో రూపొందించారు.
4. ప్రాథమిక హక్కులను రక్షించే హక్కు _____.
5. ప్రతి భారతీయునికి ఓటు హక్కు _____ వయసు నుంచి లభిస్తుంది.
6. చట్టం ముందు ప్రతి వ్యక్తిని సమానంగా చూసే పరిపాలనను _____ అంటారు.
7. మత వ్యవహారాల నుంచి రాజ్యాంగాన్ని వేరు చేయడాన్ని _____ అంటారు.
8. సామాజిక న్యాయం పెంపొందించడానికి _____ తోడ్పడతాయి.
9. భారతదేశంలో జాతీయ సమైక్యత ప్రక్రియను ప్రతిబింబించే నినాదం _____.
10. ప్రాచీన భారతదేశంలో ప్రజలంతా సమానులనే భావనను ప్రబోధించిన మతం _____.
11. ఐఏఎస్ అంటే _____.
12. ఐపీఎస్ అంటే _____.
13. రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షుడు _____.
14. _____ లేని స్వేచ్ఛ అర్థం లేనిది.
15. భారతదేశంలో_____ దే అత్యున్నత అధికారం
16. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన అనేది _____ ప్రధాన లక్షణం.
17. భారతదేశ అధికార భాష _____.
18. కేంద్ర పాలిత ప్రాంతాలు నేరుగా _____ నిర్వహణలో ఉంటాయి.
19. దేశంలో విస్తీర్ణం పరంగా అతి పెద్ద రాష్ట్రం ___.
20. 2001 జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో _____ శాతం మంది హిందువులున్నారు.
21. ప్రభుత్వ అంచనాల ప్రకారం మన దేశంలో సుమారు _____ రకాల కులాలు ఉన్నాయి.
22. ప్రజాస్వామ్య యుగంలో ఆధునిక రాజ్య ఆదర్శాలను _____ ప్రతిబింబిస్తుంది.
23. గణతంత్ర రాజ్యం అంటే ప్రజలు ఎన్నుకున్న _____ ఉండే రాజ్యం.
24. _____ లో నిరంకుశ ప్రభుత్వానికి స్థానం లేదు.
25. మన రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలను అను సరించి _____కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతం కారాదు.
26. అస్పృశ్యతను ఆచరించడం _____.
27. మన దేశాన్ని రాజ్యాంగం పటిష్టమైన _____ రాజ్యంగా రూపొందించింది.
28. రాష్ట్రాల మధ్య, రాష్ట్రాలు-కేంద్రం మధ్య ఏర్పడే వివాదాలను _____ మండలిలో పరిష్కరించు కోవచ్చు.

29. భారతీయ జీవన విధాన ప్రత్యేక లక్షణం _____.

30. భారతీయ పౌరసత్వం _____అనే ఆదర్శాన్ని ప్రస్ఫుటింపచేస్తుంది.

జవాబులు

1.16వ; 2. 22; 3. 1949; 4. రాజ్యాంగ పరిహార హక్కు; 5. 18 సంవత్సరాలు; 6. సమన్యాయ పాలన; 7. లౌకికవాదం; 8. రిజర్వేషన్లు; 9. భిన్నత్వంలో ఏకత్వం; 10. బౌద్ధ మతం; 11. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్; 12. ఇండియన్ పోలీస్ సర్వీస్; 13. డా॥ బి.ఆర్. అంబేద్కర్; 14. సమానత్వం; 15. ప్రజల; 16.సమాఖ్య ప్రభుత్వ; 17. హిందీ; 18. కేంద్ర ప్రభు త్వ; 19. రాజస్థాన్; 20. 82; 21. 6748; 22. రాజ్యాం గ ప్రవేశిక; 23. రాజ్యాంగాధిపతి; 24. ప్రజాస్వా మ్యం; 25. దేశ సంపద; 26. నేరం; 27. సమాఖ్య; 28. జాతీయాభివృద్ధి; 29. సహనం; 30. ఒకే ప్రజ-ఒకే దేశం.

ముఖ్య ప్రశ్నలు

4 మార్కులు

1. 'భారత దేశం వివిధ సంస్కృతుల సమాజం' అని ఎలా చెప్పవచ్చు?
2. జాతీయ సమైక్యతను పెంపొందించడానికి తోడ్పడే అంశాలను వివరించండి?

2 మార్కులు

1. సమ న్యాయపాలన అంటే ఏమిటి?
2 రాజకీయ పక్షాలు జాతీయ సమైక్యతను ఎలా పెంపొందిస్తాయి?

1 మార్కు

1. లౌకిక వాదం అంటే ఏమిటి?
2. సామాజిక న్యాయం అంటే ఏమిటి?
3. సమాఖ్య వాదం అంటే ఏమిటి?
4. ప్రజాస్వామ్యం అంటే ఏమిటి?